# తప్పెవరిది?

వేసవి ఎండ తీక్షణంగా వుంది. అప్పుడు టైం సుమారు మూడుగంటలై వుంటుంది. బందర్లో ఎవరినో కలుసుకుని అతనితో ఏదో ముఖ్యమైన విషయాన్ని గూర్చి మాట్లాడాలని సుధాకర్ స్కూటర్‌మీద మహావేగంతో వొస్తున్నాడు.

దారిలో ఏదో పల్లెటూరది. సుధాకర్ దాదాపావూరి చివరి కొచ్చేసరికి ఒక్కడో మంచినీళ్ళబావి, ప్రక్కనే బక్కెట్లూ కన్పించాయి. అసలే అతనికి దాహంగా వుందేమో! బావి కన్పించేసరికి అతని కెక్కడలేని దాహం పుట్టుకొచ్చింది. వెంటనే రోడ్డు పక్క చింత చెట్టు క్రింద స్కూటర్‌దిగి, దానికి స్టాండువేసి బావిని సమీపించి తృప్తిగా కడుపు నిండా నీళ్ళుతాగి ఆ చల్లని నీటితో మొహం తడుపుకుని రుమాల్తో చేతులూ మొహం తుడుచుకుంటూ ఆ చింత చెట్టు నీడ క్రింద నిలుచుని అలసట తీర్చుకుంటున్నాడు.

రోడ్డు మీద ఇంచు మించు పదేళ్ళలోపు కుర్రాళ్ళు ఒకర్నొకరు బంతితో కొట్టుకుంటూ రోడ్డుకడ్డంగా అటూ ఇటూ పరుగులుతీస్తూ ఆడుకుంటున్నారు. ఆ రోడ్డు కిరుప్రక్కలా కొద్దిగాఇళ్ళున్నాయి. వాకిళ్ళముందర ఆపిల్లల తల్లులుగాబోలు చుట్టూ మరికొందరు అమ్మలక్కలతో కూర్చుని తమ పిల్లల ఆటనుచూస్తూ వాళ్ళు బంతితో ఒకర్నొకరు బాదుకొంటుంటే సరదాగా చప్పట్లు చరుస్తూ నవ్వుకుంటున్నారు.

ఈదృశ్యం సుధాకర్ కంటపడింది. కార్లు, లారీలూ, సైకిళ్ళు తెంపు లేకుండా తిరుగుతుండే ఈ రోడ్డు మీద నిర్భయంగా పిల్లలాడుకోవటాన్ని చూసి సుధాకర్ కొంచెం భయపడ్డాడు.

పిల్లల కేమైనా ప్రమాదం జరుగుతుందేమోనన్న భయంకూడా లేకుండా పెద్దవాళ్ళు సహితం వాళ్ళ ఆటని ఆసక్తిగా తిలకిస్తూ ఆనందిస్తున్నారేమిటాని సుధాకర్ ఆశ్చర్యపోయాడు. వాళ్ళమీద కోపం



కూడా కలిగింది సుధాకర్‌కి. అలానే అటుకేసి చూస్తుండిపోయాడు.

ఇంతలో. యిటువేపునుండి ఒక బస్సు రయ్‌మని రావడం పిల్లలంతా చెల్లాచెదురుగా పరిగెత్తడం, ఓ ఎనిమిదేళ్ళ కుర్రాడు మాత్రం రోడ్డు కడ్డంగా పరుగుతీయడం, డ్రైవర్ గట్టిగా బ్రేక్ తొక్కాడేమో బస్సు కిర్రుమని శబ్దంచేస్తూ ఆగిపోవడం అన్నీ తృటిలో జరిగిపోయాయి.

ఏం జరుగుతుందోనని ఖంగారుగా అటే చూస్తున్న సుధాకర్ కళ్ళకి ఆ కుర్రవాడి నుదిమెత్తని హృదయంపై రోలర్ బండల్లాంటి బస్సు టైర్లు బరువుగా దొర్లిపోవడం, ఆ పసిప్రాణం గిల గిల తన్నుకోడం అంతా స్పష్టంగా కన్పించింది. సుధాకర్‌కి ఒళ్ళు జలదరించి ఆ దృశ్యాన్ని చూడలేక కళ్ళు గుడ్డిగా మూసుకున్నాడు.

ఆ పిల్లవాడి తల్లి కాబోలు "అమ్మో నా బిడ్డ చచ్చిపోయాడు బాబోయ్... ..." అంటూ బిగరగా ఏడ్చుకుంటూ గుండెలు బాదుకుంటూ రోడ్డుమీదకి పరుగుతీసింది.

"బంగారంలాంటి పిల్లాణ్ణి పొట్టన బెట్టుకున్నాడు. ఈడి శిరుసు పగల! ఈడిజిమ్మడియ్య! ఈణ్ణి గోతిలో పెట్ట!" ఇలా నాళ్ళనోటికొచ్చిన విధంగా డ్రైవర్ని శాపనార్థాలు పెడుతూ రోడ్డుమీదికి పరుగులు తీశారు మిగిలిన అమ్మలక్కలంతా.


కాసేపటికి సుధాకర్ మామూలు మనిషై ఒక్క ఉరుకున అక్కడికి పరుగుతీశాడు. పిల్లవాడి తల, దేహం అంతా పచ్చడి పచ్చడి అయిపోయి రక్తపు మడుగైంది. ఆ భయంతో బీభత్స హృదయ విదారక దృశ్యానికి సుధాకర్ ఒళ్ళు గగుర్పొడిచింది. ఆ దారుణ సంఘటనకి అతని హృదయం బాధగా ఆక్రోశించింది. కళ్ళనుండి వేడి కన్నీటి బిందువులు ఉబికి వచ్చాయి.

అప్పటికి బస్సులోని ప్రయాణీకులంతా క్రిందకుదిగి బిలబిలమంటూ బాలుని శవంచుట్టూ చేరి నిర్ఘాంతపోయి చూస్తున్నారు. అప్పటికింకా ఆడవాళ్ళు చేతులాడిస్తూ కోపోద్రేకంతో డ్రైవర్ని తిడుతూనే వున్నారు. పిల్లవాడి తల్లి కొడుకు శవంమీదపడి గుండెలు పగిలిపోయేట్లు విలపిస్తోంది.

డ్రైవర్‌కి నలభై రెండు సంవత్సరాలకి మించివుండవు. అతను మహా ఆందోళనతో వచ్చి ఆ దృశ్యంకేసి చూస్తున్నాడు. సుధాకర్ హఠాత్తుగా డ్రైవర్‌కేసి చూశాడు.

డ్రైవర్ కళ్ళనిండా నీళ్ళునిల్చి వున్నాయి. మొహంలో భయాందోళన చిహ్నాలు స్పష్టంగా కన్పిస్తున్నాయి మనిషి నిలువెల్లా కంపించి పోతున్నాడు. డ్రైవర్ని ఆస్థితిలో చూసిన(గి)

దొండపాటి దేవదాసు




అతనిమీద ఎంతో జాలి, విచారమూ కలిగాయి సుధాకర్‌కి.

ఇంతలో "తన్నండి, చంపండి, పొడవండి. వెధవకి నడపడం చేతకాదు వాడిబొందా లేదు, ఇలా ఎంత మంది ప్రాణాలు తీస్తాడు. పట్టుకోండి, చెట్టుకి కట్టేయండి." ఇలా పెద్దగా కేకలు పెడుతూ వొస్తున్నారు ఆ చుట్టు ప్రక్కల ఇళ్ళల్లోని మగాళ్ళు.

సుధాకర్ హఠాత్తుగా వాళ్ళవేపు చూశాడు. అప్పటికి వాళ్ళు చాలా దగ్గర కొచ్చారు రోషావేశాల్తో.

వాళ్ళేం చెయ్యబోతున్నారో గ్రహించి 'ఆగండి...' గట్టిగా అరిచాడు సుధాకర్. ఆ వచ్చినవాళ్ళంతా మంత్ర ముగ్ధుల్లా ఎక్కడివాళ్ళక్కడ ఆగిపోయి సుధాకర్ మొహంలోకి ఆశ్చర్యంగా చూశారు.

'విధివశాత్తు జరిగిపోయింది. దానికెవరేం చేస్తారు! అయినా ఇంతక్రితం పిల్లలంతా కార్లు తిరుగుతుండే ఈరోడ్డుమీద ఇష్టమొచ్చినట్లల్లా ఆడుకొంటుంటే మీరంతా వినోదంగా చూస్తుండిపోయారేగాని ఇలాంటి ప్రమాదమేదన్నా సంభవిస్తుందేమోనన్న అనుమానం గానీ భయంగానీ మీకెవ్వరికి కలుగలేదు గాబోలు! పాపం ఇప్పుడు విచారించి ఏమిటి ప్రయోజనం? మీరంతా ఎలాగో ఓర్చుకుని ప్రశాంతంగా వుండండి. జరగవలసిన తతంగం తరువాత జరుగుతుంది" అన్నాడు సుధాకర్ గంభీరంగా.



అప్పటికి ధైర్యం కలిగిందేమో "జరిగిందేదో జరిగిపోయింది. ఇహ వూరుకోండి" అంటూనోళ్ళువిప్పారు బస్సు ప్రయాణీకులు.

అంతవరకూ మౌనంగా వున్న ఓ ప్రయాణికుడు నేలమాపులు చూస్తూ ఏదో ఆలోచిస్తున్న సుధాకర్ని సమీపించి "ఏం సుధాకర్! ఎందాకా ప్రయాణం? బందరేనా? అంటూ అతని భుజం తట్టాడు.

సుధాకర్ ఉలిక్కిపడిచూసి "... కృష్ణయ్యగారా?, అవునండి బందరే వెడుతున్నాను. అక్కడ ... పేటలో ఒకతన్ని ... చాలా ముఖ్యమైనది" ... సమాధానంగా.

... మాటలు ...

పడ్డా యి. ఒక్కసారి తన దృష్టిని సుధాకర్‌మీదికి పోనిచ్చాడు. అదే సమయంలో సుధాకర్ దృష్టికూడా డ్రైవర్‌మీదికి మళ్ళింది

డ్రైవర్ మొహంలో కన్పించిన దైన్యాన్ని, అతని జాలిగొలిపే చూపుల్ని భరించలేక సుధాకర్ గిరుక్కున వెనుదిరిగి తన స్కూటర్‌వేపు నడక సాగించాడు.

ఇంతలో హఠాత్తుగా డ్రైవర్‌కేదో ఆలోచన తట్టి గబగబ నాలు గడుగులు ముందుకు వేసి 'ఏమండీ!' అని కేకేశాడు.

ఎవరాఅని సుధాకర్ వెనక్కు తిరిగి డ్రైవర్ని చూసి ఆశ్చర్యపోయాడు ఎందుకు పిల్చాడా అని.

డ్రైవర్ పరుగున సుధాకర్ని సమీపించి 'బాబూ! తమరు బందరు బుట్టాయపేటకదూ వెళ్తున్నారు?' వినయాన్ని ప్రదర్శిస్తూ ఆతృతగా అడిగాడు.

'అవును. ఏం?' ప్రశ్నార్థకంగా డ్రైవర్ మొహంలోకి చూశాడు సుధాకర్.

'ఐతే, బాబూ! తమరు నాకో చిన్న సాయం చేసిపెట్టాలి......' అంటుండగానే డ్రైవర్ కళ్ళలో నీళ్ళు నిండి స్రవించసాగాయి. దుఃఖంతో అతని గొంతు పూడిపోయింది. కొన్ని క్షణాలు అలానే మౌనంగా వుండిపోయాడు.

'ఏమిటో చెప్పండి. చెప్పకుండా లోలోపల బాధపడతారు దేనికి? త్వరగా చెప్పండి.వీలైతే తప్పకుండా చేస్తాను' ఓదార్పుగా అంటూ డ్రైవర్‌కి మరింత దగ్గరగా వెళ్ళి నిల్చున్నాడు సుధాకర్.

'నిన్నటి తెల్లవారుఝామున నా ఆరేళ్ళ పిల్లకి కొద్దిగాజ్వరమొచ్చింది. వెంటనే దగ్గర్లోవున్న డాక్టర్‌గారికి చూపించాను. ఆయనేదో టానిక్ వ్రాసిచ్చాడు. ఆ ఘమయంలో నా దగ్గర నయాపైసా లేదు. వెంటనే మా వీధిచివర్లోనే వుంటుండే నా మిత్రుడు చంద్రం దగ్గరకి వెళ్ళాను. కనీసం ఐదురూపాయలైనా అప్పిస్తాడేమోని. తీరా వెళ్ళి కనుక్కుంటే ఆయన ఆ తెల్లవారుఝాము బండికే ఏదోఅర్జంటు పనిమీద విజయవాడ వెళ్ళాడని, మళ్ళీసాయంకాలానికిగానీ తిరిగిరాడని ఇంట్లో చెప్పారు. అప్పటికే నాకు డూటీ టైమైంది. మళ్ళీవచ్చి అన్నీ చూసుకోవచ్చులే అని డ్యూటీకొచ్చి హైదరాబాద్ వెళ్ళాను. మళ్ళీ ఇవాళ ఇప్పుడొస్తున్నాను. కానీ ఇప్పుడు ఇక్కడ నా ఖర్మ ఇలా కాలింది' అంటూడ్రైవరు చేతుల్లో మొహం దాచుకొని విలపించడం ప్రారంభించాడు.

సుధాకర్ హృదయం ఆర్ద్రమై కళ్ళు చెమర్చాయి. 'అయితే నన్నేం చెయ్యమంటారు?' నెమ్మదిగా అడిగాడు.

డ్రైవర్ కళ్ళు తుడుచుకుని తీవ్ర ప్రయత్నం మీద గొంతుపెకల్చుకుని 'బాబూ! నేను కాపురం ఉంటున్నది కూడా బుట్టాయపేటే!



మా యింటి అడ్రస్ ఇస్తాను. తమరు కాస్త శ్రమనుకోకుండా మాయింటిదాకా వెళ్ళి మీరు నాకు బాగా తెలిసినవారని, నిన్న సాయంకాలం నేను మీకు హైదరాబాద్‌లో కన్పించి ఏదో అర్జంటు పనుండి అనుకున్న ప్రకారం ఇంటికి రాలేక పోయానని పిల్లకి జ్వరం మోపుగావుంటే చంద్రాన్నడిగి డబ్బు తీసుకోమన్నాననితమరు నా భార్యతో చెప్పాలి. ఇంతే ఈ కాస్త పని చెయ్యండి తమరిమేలు ఎన్నటికీ మర్చిపోలేను' అంటూ సుధాకర్ మొహంలోకి చూశాడు ఆశగా.

మనుషుల హృదయాల్లో వుండే బాధల్ని గ్రహించగల సుధాకర్‌కి సమాచారం తెలిశాక అతని హృదయం ద్రవించి పోయింది. 'ఓ తప్పకుండా చెప్తాను. అడ్రస్ దీనిమీద వ్రాసివ్వండి' అంటూ జేబులోంచి ఓ కాగితాన్ని కలాన్ని తీసి డ్రైవర్ చేతి కందించాడు.

డ్రైవర్ వినయంతో అందుకుని తనపేరు, ఇంటి అడ్రసూ వ్రాసిచ్చాడు. సుధాకర్ భద్రంగా జేబులో పెట్టుకుని బయల్దేర బోయాడు.

'బాబుగారూ... !' ఖంగారుగా పిల్చాడు డ్రైవర్. ఆశ్చర్యంగా అతని మొహంలోకి చూశాడు సుధాకర్.

'బాబుగారూ! ఇలా జరిగిందని మా యింట్లో పొరబాటునైనా చెప్పకండి. ఈ కేసువిషయం ప్రక్కవూరి పోలీసుస్టేషన్‌కెళ్ళి రిపోర్టివ్వాలి. దీని వ్యవహారం ఎప్పటికి పూర్తవుతుందో... నేను త్వరలో వస్తానని మా యింట్లో...' ఆపైన మాట్లాడలేక పోయాడు డ్రైవర్. అతని కళ్ళనుండి అశ్రుకణాలు జల జల రాలాయి. కొంతసేపటితర్వాత గబగబ కళ్ళు తుడుచుకొని 'తమ సహాయాన్ని ఎన్నటికీ మర్చిపోనుబాబూ! సరే ఇక వుంటానండీ...!' అంటూ సుధాకర్‌కి వినయంగా వొంగి నమస్కరించి డ్రైవర్ భారంగా అడుగులువేస్తూ బస్సువేపు నడిచాడు. సుధాకర్ బరువుగా ఓ నిట్టూర్పు విడిచి స్కూటర్ వేపు సాగాడు.

ఏదైనా దార్లో ఇలాంటి ప్రమాదం జరిగితే వెంటనే అక్కడికి దగ్గర్లో వున్న పోలీస్ స్టేషన్‌కి వెళ్ళి డ్రైవర్ గానీ, కండక్టర్‌గానీ రిపోర్టివ్వాలి! ఇప్పుడు ప్రమాదం జరిగిన చోటుకి బందరు పన్నెండుమైళ్ళకు పైగా వుంది.

సుధాకర్ యింకా పైనుండి బస్తున్నాడు. అతను ఇరవైమైళ్ళలోపు ప్రయాణానికి సామాన్యంగా స్కూటర్‌నే వినియోగిస్తాడు. సుధాకర్ వస్తున్న పని నిజంగా చాలా ముఖ్యమైనది. కానీ, ఇప్పుడు అత నెప్పుడైనా [illegible] సుకోవాలని వస్తున్నాడో [illegible] కాస్తా సుధాకర్ దృష్టి [illegible] అదృశ్యమై, ఆ [illegible] భార్యా, పిల్ల [illegible] న్నారు.

సుధాకర్ స్కూటర్ మహావేగంతో రోడ్డుమీద పరుగులు తీస్తోంది.

● ● ●

సుధాకర్ తనకు డ్రైవరిచ్చిన అడ్రస్ ప్రకారం అతని ఇల్లు తెలుసుకుని ఇంటి ముందర స్కూటర్ దిగి గుమ్మంవేపు చూశాడు. ఇంట్లో కొంతమంది ఆడవాళ్లు హడావుడిగా అటూఇటూ తిరుగుతున్నారు.

పాపం ఆయన కూతురుకేం ప్రమాదం జరగలేదుగదా? ఆందోళనగా అడుగులు ముందుకువేశాడు. సుధాకర్. ఇంతలో లోపల్నుంచో నడివయస్కురాలు అతన్నిచూసి గబగబ వాకిట్లోకొచ్చి "ఎవరు కావాలండీ!" అని ప్రశ్నించింది.

"అది సరేగానీ ఇంట్లో ఏమిటి హడావుడి! ఇది డ్రైవర్ రామయ్యగారిల్లేకదూ!" అన్నాడు కొంచెం ఖంగారుపడుతూ.


"అవును బాబూ ఇదే! పాపం వాళ్ళ కొచ్చిన కష్టం ఏమని చెప్పమంటారు...?" ఆమె మాటలు పూర్తి కాకముందే "ఏమ్మా! అలా అంటున్నావ్? ఆయన కూతురి కెలా వుంది?" ఆందోళనగా అడిగాడు.

"ఆ పిల్లకి నిన్న పొద్దున కొద్దిగా జ్వరం తగిలింది. అదే తగ్గుతుందిలే అనుకున్నారో ఏమో? పాపం రామయ్యగారు మామూలుగా డ్యూటీకి హైదరాబాద్ వెళ్ళాడు. సరిగ్గా ఉదయం పదిగంటలయ్యే సరికి ఆ పిల్లకి జ్వరం ఇంకా ఎక్కువై దాంతోబాటు చిన్నబిడ్డ ఛేష్ట వచ్చింది. అది తెలుసుకుని రామయ్య భార్య సీతమ్మ ఖంగారుగా మాయింటికి:పరుగెత్తుకొచ్చి విషయం చెప్పింది. ఇద్దరం పిల్లను తీసుకుని పెద్దాసుపత్రికి వెళ్లాం. అదృష్టవశాత్తు ఆ డాక్టర్‌గారెవరో మహానుభావుడు మంచి మందు వేయడంవల్ల ప్రమాదం తప్పింది. అప్పటికి సరిగ్గా రెండు గంటలయింది. అప్పటివరకూ మేం భోజనం చేయలేదు గనుక ఆకలనిపించి పిల్లని ప్రక్కవాళ్ళతో చూస్తుండమనిచెప్పి మేం ఇంటికొచ్చాం. ఇంతలో సీతమ్మ నిండు గర్భవతి గనుక ఆమెకు నొప్పులు ప్రారంభమయ్యాయి. ఇప్పటికి రెండు గంటల నుంచి అవస్త పడుతున్నది. ఇంకా పిండం బయట పడలేదు. వాళ్ళాయన ఈ పాటికి డ్యూటీ దిగవలసింది మరెందుకనో ఇంకా రాలేదు. మీ రాయన్తో ఏమైనా పనుండి వచ్చారా?" అందామె.

డ్రైవర్ కుటుంబ పరిస్థితుల్ని విన్న తరవాత అతనికెంతో విచారమూ సానుభూతీ కలిగాయి. ఈవిషయాన్ని గురించే ఆలోచిస్తుండి పోయాడతను.

"ఏం బాబూ! మాట్లాడరేం?" అందామె. అప్పటికి సుధాకర్ ఆలోచనల నుండి తేరుకుని "ఆఁ... ఆఁ... నేనాయనకు బాగా తెలిసినవాణ్ణి! నిన్న సాయంకాలం నాకాయన హైదరాబాద్‌లో కన్పించి ఆయనకి అక్కడేదో అర్జంటు పనుందని,






త్వరలో వస్తానని ఇంట్లో చెప్పమన్నాడు. నాకీ వూళ్ళో చాలాముఖ్యమైన పనులుండడంవల్ల సరేనని వెంటనే బయల్దేరి వచ్చాను. ఆయన భార్యకివ్వమని నాచేతికి డబ్బుకూడా యిచ్చాడు" అన్నాడు సుధాకర్.

రామయ్య డబ్బిచ్చి మనిషిని పంపాడని తెలుసుకున్న ఆమె తన మోహాన్ని సంతోషంతో ఇంతచేసుకొని "సీతమ్మా! మీ ఆయనకి హైదరాబాద్‌లో ఏదో అర్జంటు పనుండి ఆగిపోయాడట,. త్వరలో వస్తానని నీకు చెప్పమని డబ్బుకూడా యిచ్చి పంపాడట. అడుగో ఆ బాబుగారు ... నిల్చునివున్నారు" అంటూ లోపలికి వెళ్ళిపోయిందామె.

పాపం ఆమె రెండు గంటలనుండి నొప్పుల్తో బాధపడుతుంటే ఇక్కడున్న వారిలో ఒక్కరికైనా ఆమెను హాస్పిటల్ తీసుకెళ్ళాలన్న ఆలోచనే రాలేదా? ఒకవేళ అలాంటి అభిప్రాయం ఎవరికన్నా కలిగినా ఆ, మనకెందుకులేఅని వూరుకున్నారా? ఆలోచిస్తున్న సుధాకర్‌కి లోపల్నుండి హృదయ విదారకమైన మూల్గులిన్పించింది. ఆమె నిప్పుడు ఏం చేయాలన్న విషయం తను కూడా మర్చిపోయి మొద్దులా నిల్చున్నాడేమాని తిన్ను తాను నిందించుకుని లోపలున్న ఆమెను కేకేశాడు. ఆమె "ఏంబాబూ" పిల్చారా?" అంటూ గుమ్మం దగ్గర కొచ్చింది.

'అవునమ్మా! నే నిప్పుడేవస్తాను సీతమ్మగార్ని హాస్పిటల్‌కి తీసుకెడదాం. సిద్ధం చెయ్యండి' అంటూ సుధాకర్ వెనుదిరిగి రోడ్డువేపుకి వెళ్ళి కాసేపట్లో ఓ రిక్షాని తీసుకొచ్చాడు.

ఈలోపుగా అక్కడున్న ఆడవాళ్ళు సీతమ్మని సిద్ధంచేసి నెమ్మదిగా నడిపించుకుంటూవచ్చి రిక్షాలో కూర్చోబెట్టారు.

'సుబ్బమ్మక్కా! కాస్త నువ్వ కూడా రామ్మా!' ఆ నడివయస్కురాల్ని వుద్దేశించి ప్రాధేయపూర్వకంగా అడిగింది సీతమ్మ.

'పాపం! కాస్త సహాయంగా మీరూ రండి సుబ్బమ్మగారూ!' అన్నాడు సుధాకర్. సుబ్బమ్మ కాదనలేకపోయింది. రిక్షా బయల్దేరింది గవర్నమెంటు హాస్పిటల్ కేసి. దానికి వెనుకే సుధాకర్ స్కూటర్ బర్... మని శబ్దంచేస్తూ బయల్దేరింది.

రిక్షా సరాసరి వచ్చి మెటర్నిటి వార్డు గేటుముందరాగింది. సుధాకర్ స్కూటర్ దిగాడు. అప్పటికే గూర్ఖావాడు మెయిన్ గేటుదగ్గర లోపల్నుండి బైటికొచ్చేవాళ్ళు, బైటనుండి లోపలి కెళ్ళేవాళ్ళు ఎక్కువమంది చేరివుండడంవల్ల అక్కడి కెళ్ళాడు.

'అడుగో! ఆ డాక్టర్‌గారే బాబూ! పొద్దున పిల్లకి సూదులేసింది' అంటూ మెయిన్ గేటువేపు చెయ్యి చూపించింది సుబ్బమ్మ.

దూరంగా డాక్టర్ మూర్తి సైకిల్ మీద గేటువేపు వొస్తున్నాడు. వెతకబోయిన తీగ కాళ్ళకు తగిలినట్లు 'ఓ! మూర్తి సమయానికి కన్పించాడు. ఆయన నాకు తెలుసు. నేను మాట్లాడుతానులేమ్మా!' సుబ్బమ్మతో అని సుధాకర్ మెయిన్ గేటు వేపు ఆత్రంగా నడిచాడు.

అప్పుడే గేట్లోంచి బైటికొచ్చిన డాక్టర్ మూర్తి సుధాకర్ని చూసి "హల్లో మిస్టర్ సుధాకర్! ఎప్పుడు రావడం?' అంటూ ఠక్కున సైకిల్ దిగి సుధాకర్‌తో కరచాలనంచేశాడు.

సుధాకర్ సీతమ్మ పరిస్థితిని చెప్పి, మెటర్నిటి వార్డులోని నర్సులతోనూ డాక్టర్లతోనూ ఆమె విషయంలో కాస్త జాగ్రత్త తీసుకోవలసిందిగా చెప్పిరమ్మని మూర్తిని అభ్యర్థించాడు.

'ఓ...అయితే వాళ్ళెవరు? నీకేమైనా బంధువులా సుధాకర్!' ప్రశ్నించాడు మూర్తి.


'ఆ విషయం నిదానంగా చెప్తాను. నువ్వు త్వరగా వెళ్ళు' అన్నాడు ఖంగారుగా.

'సరే! నువ్వామెను తీసుకురామ్మా!' సుబ్బమ్మనుద్దేశించిచెప్పి, మూర్తి లోపలికెళ్ళాడు. ఈలోపు సీతమ్మ కూతురిపేరు, ఏ వార్డులో వుంద మొదలైన వివరాలు సుబ్బమ్మనడిగి తెలుసుకున్నాడు సుధాకర్. సుబ్బమ్మ సీతమ్మని నెమ్మదిగా లోపలికి నడిపించుకుపోయింది.

కాసేపట్లో డాక్టర్ మూర్తి తిరిగొచ్చి 'డోంట్ వర్రీ సుధాకర్! నేనన్నీ చెప్పి వచ్చాను.' అన్నాడు.







తరువాత సీతమ్మ కూతురు విషయం అడిగాడు సుధాకర్. ఆపిల్లని జ్ఞాపకం తెచ్చుకొని 'ఓ ఆ పిల్లా! ఆమెకేమీ పరవాలేదు. వాళ్ళు పరిస్థితిని త్వరంగా తెలుసుకుని తీసుకువచ్చారు. అందేత ప్రమాదం తప్పిపోయింది. వీళ్ళని గురించి నువ్వేమీ ఖంగారుపడకు. నేనన్నీ చూస్తాను. సరే మిస్టర్ సుధాకర్! నేను కాస్త అర్జంటు పనిమీద వెడుతున్నాను. మళ్ళీ కలుస్తా' అన్నాడు మూర్తి సైకిలెక్క బోతూ.

'థాంక్యూ వెరీమచ్' అన్నాడు సుధాకర్. మూర్తి చిరునవ్వు నవ్వి హడావుడిగా సైకిలెక్కి వెళ్ళిపోయాడు.

సుధాకర్ పాపంఉదయమెప్పుడో భోంచేశాడు. ఈ వ్యవహారంలో అతను తన ఆకల్ని మర్చిపోయాడు. ఇప్పుడు తనకి విపరీతమైన ఆకలి అనిపించి బజారు బయల్దేరాడు తనవాహనా న్నధిరోహించి. అతను టిఫిన్ కాఫీ ముగించి మళ్ళీ హాస్పిటల్‌కి బయల్దేర బోతుండగా ఓ మిత్రుడు కన్పించాడు. అతన్తో మాట్లాడి శలవు తీసుకుని మరి కొంచెం దూరం వెళ్ళేసరికి మరో తెలిసినాయన కన్పించాడు. మొత్తానికి మళ్ళా అతను హాస్పిటల్ చేరుకునేసరికి రెండుగంటలు గడిచిపోయాయి. గేటు ముందర స్కూటర్‌దిగి లోపలికి వెళ్ళబోయేసరికి వరండాలో నిల్చున్న సుబ్బమ్మ నవ్వుమొహంతో గబగబ అతని కెదురుగావచ్చి 'బాబుగారూ! మీరటు వెళ్ళిన గంటలోపు సీతమ్మ సుఖంగా ప్రసవమైంది. మగ పిల్లాడు

పుట్టాడు. తల్లీ పిల్లాడు బాగున్నారు. ఇంతకుముందు ఆ డాక్టరుగారు వాళ్ళతో మాట్లాడి వెళ్ళడంవల్ల వాళ్ళు పనులు చాలా శ్రద్ధగా చూశారు. ఇంతకుముందే సీతమ్మ కూతుర్ని కూడా చూసి వచ్చాను. బాగానే వుంది. చక్కగా మాట్లాడుతున్నది కూడా!" అంది.

ఇది విన్న తరువాత సుధాకర్‌కి నెత్తిమీద నుండి పెద్ద బరువుదించినట్లయి అతనికెంతో సంతోషం కలిగింది "అమ్మా! నేనోమాటు సీతమ్మగార్ని ఆమె పిల్లవాణ్ని చూసి వెళ్ళాలనుకుంటున్నాను" అన్నాడు ఎంతో ఉత్సాహంగా. "రండిబాబూ!" అంటూ సుబ్బమ్మ ముందు బయల్దేరింది. సుధాకర్ ఆమెననుసరించాడు.

"ఏమ్మా! ఎలావుంది ఒంట్లో!"

"బాబూ! మీరెవరో సమయానికి దేవుళ్ళావచ్చి ఆదుకున్నారు. మా జీవితంలో మర్చిపోలేం!" అంటూ సీతమ్మ రెండుచేతులెత్తి సుధాకర్‌కి నమస్కరించింది.

'ఛా... అదేమిటమ్మా! నేచేసిందేముంది? అంతా అపరమాత్ముడు చేశాడు."

"బాబు గారూ! నేను మగ బిడ్డని కన్నానని మావారికి తెలిస్తే అబ్బ... ఎంత సంతోషపడతాడనుకున్నారు. కానీ పాపం సమయానికి లేకుండా పోయారు. చూడండి నా బుజ్జి బాబుని... ..." పిల్లాడి మీదున్న ముసుగును తొలగించింది సీతమ్మ ఆమె పక్కలో చందమామలా వెలిగిపోతున్న బుల్లిబాబుని విస్ఫారిత నేత్రాలతో తిలకించాడు సుధాకర్.

ఈ పసిబాలుని తండ్రి తనో హంతకుడుగానూ, ఘాతకుడుగానూ, ఇంకా పలు రకాలుగా దూషించబడుతున్నాడక్కడ. తను అందాల బాబుని కన్నదని ఎప్పుడు చెప్పాలాయనకు? ఆ ద్వారా ఆయన మొహంలో వ్యాపించే సంతోషరేఖల్ని తానెప్పుడు చూడాలి. ఆయన ఆనందంతో పాలు పంచుకుని తానెప్పుడు తృప్తి పడాలి? అని అతని రాకకోసం ఒళ్ళంతా కళ్ళు చేసుకుని ఆశగా ఎదురు చూస్తోంది అతని భార్య యిక్కడ. సుధాకర్‌కి కళ్ళలో నీళ్ళు తిరిగాయి. రుమాల్తో చాటుగా తుడుచుకున్నాడు.

హఠాత్తుగా అతనికేదో గుర్తొచ్చి గభాల్న ప్యాంటుజేబులోంచి పర్సు బైటికి తీశాడు. అందులో నాలుగు పదులు బైటికి తీసి "మర్చిపోయా! ఇదిగోనమ్మా మీ ఆయనగారిచ్చిన డబ్బు!" అంటూ చెయ్యి జాపాడు.

నిజంగా ఆ డబ్బు తన భర్త యిచ్చాడుకాబోలనుకుంది సీతమ్మ. తన పరిస్థితి తెలుసుగనుక ఎంతో దూరమాలోచించి డబ్బు పంపారాయన. నిజంగా ఆయనకు తనంటే ఎంత ప్రేమ! అనుకుంటూ సుధాకర్ చేతిలోంచి డబ్బందుకుని మరోసారి తన కృతజ్ఞతను వ్యక్తం చేసింది.

"సరే నే నిహ వెళ్ళొస్తానమ్మా!" అంటూ శలవుతీసుకుని వెనుదిరిగి అడు



గులు వేసుకుంటూ వరండా చివరకొచ్చాడు సుధాకర్.

"బాబుగారూ! వెళ్ళిపోతున్నారా?" అంది సుబ్బమ్మ వెనకనించి.

"ఓ! సుబ్బమ్మగారా? రండి రండి!" అని మళ్ళీ పర్సుతీసి ఐదు రూపాయల నోటుబైటికితీసి "అమ్మా! సీతమ్మగారికి మీరెంతగానో తోడ్పడ్డారు. అందుకు నేనెంతో సంతోషిస్తున్నాను. రేపు ఎవరికెలాటి స్థితివస్తుందో? ఏమైనా ఆపదసమయాల్లో మనుషులు ఒకరికొకరు సహాయం చేసుకోడంకంటే గొప్ప విశేషం మరొకటేముంది?

సీతమ్మ హాస్పిటల్‌నుండి విడుదలయ్యేంతవరకు జాగ్రత్తగా చూస్తుండమ్మా! ఇదుగో ఈ అయిదు రూపాయలు తీసుకుని మీ పిల్లలకేమైనా కొనిపెట్టండి." అంటూ అయిదు రూపాయల కాగితాన్ని సుబ్బమ్మకందించబోయాడు సుధాకర్.

'అదేమిటి బాబుగారూ! అన్నీ తెలిసిన మీరే ఇట్లాచేస్తే ఎట్లా! సీతమ్మ మంచితనం చూసే నేనామెతో స్నేహంచేస్తూ కలుపుగోలుతనంగా వుంటున్నా! మేమెంత పేదవాళ్ళమైనా మామనసులట్లా కలిసిపోయాయి. అయినా డబ్బుతీసుకుని ఆమెకు సహాయపడతానా? లేకపోతే చెయ్యనా? అదేమిటి బాబుగారూ! మీరెప్పుడూ అట్లాఅనుకోకండి. పరవాలేదు మీ దగ్గరే వుంచండి."

"అట్టే అలా అనకమ్మా! నాసంతోషం కొద్దీ ఇస్తున్నాను పుచ్చుకోమ్మా! మీరేమీ అనుకోకండి." అన్నాడు సుధాకర్. ఆమె కాదనలేక తీసుకుంది. మొత్తానికి ఈ కాలపు మనిషి కాదనుకుంది సుబ్బమ్మ. వయసులో ఆమెకంటే చాలాచిన్నవాడు గనుక అతన్ని తన హృదయపూర్వకంగా ఆశీర్వదించింది మనస్సులోనే!

మధ్యాహ్నం జరిగిన సంఘటన ఒక్కసారి మళ్ళీ సుధాకర్ కళ్ళ ముందు కదలాడింది. తప్పత్రాగి డ్రైవ్‌చేసేవాళ్ళనీ, జనసమ్మర్దం హెచ్చుగా వున్నచోట్లకూడా స్పీడుగా పోవడమనేది ఓఘనంగాభావించే డ్రైవర్లని, మరీ అందులో నేర్చుకోకుండా ప్రమాదాలు కలిగించేట్లుచేసే వాళ్ళని కఠినంగా శిక్షించవల్సిందే! వాళ్ళని గురించి జాలిపడటం అనవసరం!

మరి మధ్యాహ్నం జరిగిన ప్రమాద సంఘటనకి కారకులెవరు? నిజంగా ఆ సంఘటనలో తప్పెవరిది?

హఠాత్తుగా సుధాకర్‌కి కళ్ళనిండా నీళ్ళు నింపుకుని భయాందోళనతో నిలువెల్లా కంపించిపోతూ ఆ భయంకర భీభత్సహృదయ విదారక దృశ్యాన్ని తిలకిస్తున్న డ్రైవర్ రామయ్య గుర్తొచ్చాడు. సుధాకర్ కళ్ళనుండి రెండు వేడి కన్నీటి బిందువులు బరువుగాజారి క్రిందకు దొర్లిపడ్డాయి.

మళ్ళీ తనా డ్రైవర్ని కలుసుకోలేదు! అతని దైన్యస్థితిని చూసి భరించలేదు తను! సుధాకర్ విచార భారంతో కృంగిపోతున్న తన శరీరాన్ని స్కూటర్‌మీద నెమ్మదిగా నిలబెట్టాడు. స్కూటర్‌కూడా కాసేపు బాధగా అరిచినా క్రమేపీ వేగాన్నందుకుంది...

□□□

---

మళ్ళీ మళ్ళీ చదివి ఆనందించదగిన

## ముళ్ళపూడి వెంకట రమణీయాలు

| | | |
|---|---|---|
| ఋణానందలహరి | (తృతీయ ముద్రణ) | 2—00 |
| ఇద్దరమ్మాయిలూ - ముగ్గురబ్బాయిలూ | (ద్వితీయ ముద్రణ) | 2—00 |
| గిరీశం లెక్చర్లు | ( ,, ) | 2—50 |
| నవ్వితే నవ్వండి | ( ,, ) | 2—50 |
| రాధ - గోపాలం | ( ,, ) | 2—00 |
| రాజకీయ బేతాళపంచవింశతిక | | 5—00 |

## నవోదయ పబ్లిషర్స్
ఏలూరు రోడ్ విజయవాడ2

---



# కట్టు కథ

రామారావు నెత్తికి కట్టు కట్టుకుని ఆఫీసుకు వచ్చాడు. తోటి గుమాస్తాలంతా చుట్టూ మూగి 'ఏమిటా కట్టు? అంత పెద్ద దెబ్బ ఎలా తగిలించుకున్నావ్?' అని ఆదుర్దాగా అడిగారు.

రామారావు వేదాంతిలా నిట్టూరుస్తూ 'విషాదగాథ. వింటే బాధ' అన్నాడు.

'ఫరవాలేదు చెప్పు. నీ గాథలో బాధ మేంకూడా పంచుకుంటాం' అని ఒత్తిడి చేశారు మిత్రులు.

'పదేళ్ళకిందటి సంగతి అది నేను బి. ఏ. చదువుతున్న రోజులు. మా యింటిపక్కన ప్లీడరుగారికి లక్షరూపాయిల ఆస్తి, లక్షణమైన కూతురూ వుండేవి. ఆ అమ్మాయి స్కూలుఫైనల్ చదువుతుండేది. నాకు పుస్తకాల పురుగనే బిరుదు, ఆ అమ్మాయికి వైజయంతీమాల అనే నిక్‌నేమ్ వుండేవి. నా బిరుదు సార్థకమని నాకు తెలుసుగాని, ఆ పిల్ల సంగతి నాకు తెలియదు. నేనెప్పుడూ ఆ అమ్మాయిని అంత పరిశీలనగా చూడలేదు. ఒక రోజు ఆ అమ్మాయి ఏదో లెక్క తెలియడంలేదని వచ్చి చెప్పించుకుని వెళ్ళింది. ఇలాగే రోజూ అది తెలియడంలేదు, ఇది అర్థం కావడంలేదని వచ్చి పాఠాలు చెప్పించుకునేది. నేను వరండాలో కూర్చుని చదువుకుంటుంటే 'తుమ్మెదా ఒకసారి మోమెత్తి చూడమని... ...' అని అద్భుతంగా పాడేస్తూ నా చదువు డిస్టర్బ్ చేసేది. ఒకసారి ఏదో పుస్తకం కావాలని తీసుకెళ్ళి మర్నాడు మళ్ళీ యిచ్చేసింది. అందులో 'నేను మిమ్మల్ని ప్రేమిస్తున్నాను. మీరుకూడా నన్ను ప్రేమిస్తుంటే మా నాన్నగారితో చెప్పి సంబంధం నిశ్చయం చేయిస్తాను' అవటా అని ఏదో ఉత్తరం వుంది. నేను 'ఎవరిదో ఉత్తరం నా పుస్తకంలోకి వచ్చిందమ్మాయ్' అని దాన్ని తిరిగి యిచ్చేశాను.

ఇవాళ పొద్దున మామూలుగా మా ఆవిడకి వంట్లో బాగా [illegible]దున మామూలుగా వంట చేస్తున్నాను. పొయ్యి మండడం[illegible] కూర వుడకడంలేదు. ఆఫీసు టైమయిపోతోంది. చేత్తో [illegible] పుచ్చుకుని పులుసు కలియబెడుతున్నాను. హఠాత్తుగా [illegible] సంగతి జ్ఞాపకం వచ్చి ఆ ఉత్తరం నాకేనని అర్థమైంది. [illegible] బాదుతున్నాను. తల చిట్లింది. అయ్యో, అది విషయం.'

—ఎ. నెప్పర్—